కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో

ఉప ఆలయాల ఏర్పాటు తగదు

- భక్తుల అభీష్టాన్ని మన్నించాలి
- చైర్మన్ కందుల ఒంటెద్దు పోకడ నిర్ణయాలు చెల్లవు
- కనకమహాలక్ష్మి అమ్మవారి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కందుల నాగరాజుపై ఈఓ ఫిర్యాదు



విశాఖపట్నం, జననేత న్యూస్: వన్‌టౌన్ బురుజు పేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కందుల నాగరాజుపై దేవస్థానం కార్యనిర్వహణాధికారిణికి ట్రస్టు బోర్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. కనకమహలక్ష్మి అమ్మవారి గర్భాలయంలో విగ్రహాన్ని పోలిన వేరొక విగ్రహాన్ని, అమ్మవారి వెనుకభాగంలో ఆలయ ప్రాంగణంలో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించాలని చైర్మన్ నిర్ణయం తీసుకుంటున్నట్టు ఈఓకు వివరించారు. ఎండలో ఎండి, వానలో తడిసి, నిత్యం పసుపు, కుంకుమ, పాలు నారికేళ నీళ్ళుతో పూజలు, అభిషేకాలు జరగాలని అమ్మవారు కోరుకున్నారని ఇప్పుడు ఈ ఆలయంలో ఉప ఆలయాలు నిర్మించడం శాస్త్ర విరుద్ధమని, ప్రతి సంవత్సరం వినాయకచవితికి మట్టి వినాయకున్ని పెట్టి 5 రోజులపాటు రెండు పూటలా పూజలు నిర్వహిస్తారని, ఇప్పుడు విరుద్ధంగా దేవలయంలో వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించాలని అనుకోవడం సరికాదన్నారు. గతంలో 1917 సం॥లో బ్రిటిష్ వారి పరిపాలనకాలంలో అమ్మవారి విగ్రహాన్ని తొలగించి బురుజుకొండ ప్రక్కన పడవేశారని, అప్పుడు విశాఖ నగరమంతా ప్లేగు వ్యాధి వచ్చిందని, అమ్మవారి విగ్రహాన్ని యదాస్థితి (ప్రస్తుత) ప్రదేశంలో తిరిగి ప్రతిష్టించిన తరువాతే యధాస్థితి వచ్చిందని గుర్తుచేశారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ కనకమహలక్ష్మి అమ్మవారి గర్భాలయంలో ఎటువంటి ఇతర దేవతల ఉపఆలయాలు నిర్మించుకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు.